ABN ఆంధ్రజ్యోతి

నేరస్థుల పాలిట 'అంబిస్' అస్త్రం

నేరస్థుడి వేలిముద్రలతో పాటు రూపురేఖలు నిక్షిప్తం

అంబిస్‌లో ఆప్‌లోడ్ అయితే ఎక్కడున్నా దొరికిపోవాల్సిందే..

పైలట్ ప్రాజెక్టులో భాగంగా హనుమకొండ పోలీస్‌స్టేషన్ ఎంపిక



ల్యాప్‌లో ఏర్పాటు చేసిన అంబిస్ సెట్

వరంగల్ క్రైం, డిసెంబర్ 8 (ఆంధ్రజ్యోతి): నేరం చేసిన వ్యక్తి ఇక తప్పించుకోలేడు. నేరస్థుడు ఎక్కడున్నా.. దొరికిపోవడానికి పోలీసుశాఖ సరికొత్త సిస్టమ్‌ను ప్రవేశపెట్టబోతోంది. క్షణాల్లో నేరస్థుల వివరాలు తెలుసుకునేలా కొత్తగా ఆటోమెటిడ్ మల్టీమోడల్ బయోమెట్రిక్ ఐడెంటిఫికేషన్ సిస్టం (అంబిస్)ను ప్రయోగించబోతోంది. దీన్ని పైలట్ ప్రాజెక్టుగా వరంగల్ పోలీస్ కమిషనరేట్‌లోని హనుమకొండ పోలీస్‌స్టేషన్‌ను ఎంపిక చేశారు.

విదేశీ టెక్నాలజీ

నేరస్థులు పోలీసులకు సాక్ష్యాధారాలు లభించకుండా వివిధ మార్గాలను అనుసరిస్తూ నేరాలకు పాల్పడుతున్నారు. అలాంటి సమయంలో నేరాలను చేధించడం పోలీసులకు సవాల్‌గా మారింది. వారిని గుర్తించి శిక్షపడేలా చేయడంలో ఆలస్యమవుతోంది. అలాంటి వాటిని అధిగమించేందుకు ఆటోమేటిడ్ ఫింగర్ ప్రింట్ ఐడెంటిఫికేషన్ సిస్టం (ఆఫిస్) స్థానంలో విదేశాల్లో వినియోగిస్తున్న కృత్రిమ మేధ (ఏఐ) ఆధారిత అంబిస్‌ను తెలంగాణ పోలీసులు వినియోగించబోతున్నారు. రాష్ట్రవ్యాప్తంగా ఐదు పోలీస్‌స్టేషన్‌లలో ముందుగా అంబిస్‌ను ప్రయోగించబోతుండగా, అందులో వరంగల్ పోలీస్ కమిషనరేట్‌లోని హనుమకొండ పోలీస్ స్టేషన్‌లో ఒకటి.

అంబిస్‌పై ప్రత్యేక శిక్షణ

ఇంతకు ముందు వేలిముద్రల ద్వారా నేరస్థుడిని కనుగొనేవారు. దీనికి ఆఫిస్‌ను వినియోగించేవారు. దీనిపై ఫింగర్ ప్రింట్ నిఫుణులతో పాటు ఆయా రాణాల్లో పనిచేసే క్రైం విభాగం పోలీసులకు అవగాహన ఉండటంతో వేలిముద్రలను ఈజీగా గుర్తించేది. రాణాల వరిధిలో పట్టుబడ్డ నిందితుడు కానీ, అనుమానాస్పద వ్యక్తి వేలిముద్రలు సేకరించి కమిషనరేట్ కార్యాలయంలో ఉన్న ఫింగర్‌ప్రింట్ విభాగానికి సమాచారం చేరవేయగానే సంబంధిత వ్యక్తిపై ఎలాంటి నేరాలు ఉన్నాయనే తెలుసుకొనే వీలుండేది. అయితే కొత్తగా తీసుకొచ్చిన అంబిస్‌లో మనిషి రెటీనా తీసుకునేందుకు ఐరిస్, వెంట్రుకల రంగు, ఎత్తు, బరువు, కాలి ముద్రలు, మొత్తంగా మనిషి ఆకారానికి గుర్తించే వద్దతి ఉండటంతో గత నెల 6న హైదరాబాద్‌లో రెండు రోజుల పాటు శిక్షణ ఇచ్చారు. వరంగల్ పోలీస్ కమిషనరేట్ నుంచి ఫింగర్ ప్రింట్ అధికారులతో పాటు హనుమకొండ పోలీస్‌స్టేషన్ నుంచి ఇద్దరు కానిస్టేబుళ్లు హాజరయ్యారు. పైలట్ ప్రాజెక్టులో భాగంగా ఎంపికైన రాణాల్లో అంబిస్‌ను ఈనెల 6న సీఎం రేవంత్‌రెడ్డి హైదరాబాద్‌లో ప్రారంభించగా రెండు రోజుల కిందట హనుమకొండ పోలీస్‌స్టేషన్‌లో అంబిస్ సేవలు అమలులోకి వచ్చాయి. క్రిమినల్ ప్రొసీజర్ ఆఫ్ ఐడెంటిఫికేషన్ - 2022 యాక్ట్ ప్రకారం ఇక నుంచి నేరస్థులతో పాటు అనుమానాస్పద వ్యక్తుల వివరాలను సేకరించి అంబిస్‌లో పొందపరచనున్నట్లు ఫింగర్ ప్రింట్ విభాగం అధికారి ఒకరు తెలిపారు.

రూ.8 లక్షల సామగ్రి అందజేత

వేలిముద్రలు సేకరించడానికి క్రైం పార్టీ వద్ద ఎంఎస్‌సీడీ అనే డివైస్ ఉండేది. ఎక్కడికి వెళితే అక్కడికి తీసుకపోయే వీలుండేది. కానీ అంబిస్‌కు కొత్తగా ల్యాప్ మాదిరిగా ప్రత్యేక రూమ్ కేటాయించారు. ఆ రూమ్‌లో అత్యాధునికమైన కంప్యూటర్, ఐరిస్, ఫింగర్ ప్రింట్, పామ్ స్కానర్, ఎత్తు కొలిచే చార్ట్, బరువు చూసే మిషన్ అందుబాటులో ఏర్పాటు చేశారు. వీటన్నింటికీ సుమారు రూ.8 లక్షల ఖర్చు అయి ఉంటుందని అంచనా. హనుమకొండ పోలీస్‌స్టేషన్‌లో అంబిస్ ద్వారా మంచి ఫలితాలు వస్తే కమిషనరేట్ పరిధిలోని అన్ని పోలీస్‌స్టేషన్‌లలో అమలు చేయడానికి ఉన్నతాధికారులు ఆలోచనలు చేస్తున్నారు.

అత్యాధునిక టెక్నాలజీని వినియోగిస్తున్నాం..

కమిషనరేట్ ఫింగర్ ప్రింట్ ఇన్‌స్పెక్టర్ జి.దేవేందర్



దేశంలోనే తెలంగాణ ఫింగర్ ప్రింట్ బ్యూరో వినియోగించేది లాలా అత్యాధునిక కమైన టెక్నాలజీ. ఈ టెక్నాలజీ రష్యాలో అందుబాటులో ఉంది. ఈ టెక్నాలజీని దేశం లో ఎక్కడా వినియోగించడం లేదు. అంబిస్ అనేది అద్భుతంగా పనిచేస్తోంది. దీన్ని అప రేట్ చేసే వారు లీలకం. గతంలో తీసుకనే వేలిముద్రలకు అదనంగా ఈ సాఫ్ట్‌వేర్‌లో ఐరిస్, పుట్ ప్రింట్, వ్యక్తి శరీరాకృతులు అనేవి జతరాబడ్డాయి. పైలట్ ప్రాజెక్టుగా ఎంపికబడ్డ హనుమకొండ పీఎస్‌లోని ఇద్దరు సిబ్బంది ప్రత్యేక శిక్షణ పొందారు. రానున్న రోజుల్లో కమిషనరేట్ వ్యాప్తంగా అన్నిరాణాల్లో అమలుచేసే అస్కారం ఉంది.